ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 20 -11-2025 | పేజీలు: 16

## భారీ కొండచిలువ ను పట్టుకొని పెద్దబండ అడవి సురక్షిత ప్రాంతంలో వదిలిన

**సిర్పూర్ (టి) నవంబర్ 19, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం ఆ చెల్లి గ్రామ పరిధిలోని వడ్ల చేనులో భారీ కొండచిలువ ఉందని సమాచారం అందగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఫారెస్ట్ బీట్ అధికారి అరుణ్ రెడ్డి సిబ్బందితో కలిసి కొండచిలువ ఉన్న ప్రదేశానికి వెళ్లి సందర్శించిన అనంతరం అట్టి కొండచిలువను సిబ్బంది సహాయంతో పట్టుకొని సంచిలో భద్రపరిచి దాన్ని పెద్ద బండ అడవి నిర్మానుష ప్రాంతంలో తీసుకువెళ్లి సురక్షితంగా వదిలారు. అనంతరం ఫారెస్ట్ బీట్ అధికారి అరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పాలను, కొండచిలువలను అటవీ జంతువులను ఎలాంటి హాని తలపెట్టవద్దని, ఏమన్నా కనపడిన ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.అటవీ వన్యప్రాణులను సంరక్షించాలని అన్నారు. అటవీ జంతువులను,వేటాడిన హాని తలపెట్టిన ఇబ్బందులకు గురి చేసిన,చంపిన అటవీ జంతువుల సంరక్షణచట్టం ప్రకారం చట్టారీత్యా చర్యలు తీసుకొని కేసును నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# తపాల శాఖలో నిరీక్షణ






### ఏడాది కావస్తున్నా అందనిది తపాల శాఖ విరమణ ఉద్యోగుల భత్యాలు


### ఆందోళన లో విరమణ ఉద్యో గులు

### చెల్లింపు లో ఉన్నతాధికారుల జాప్యం

2లో

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)**

తపాలా శాఖలో సుదీర్ఘ కాలం గా పని చేసి ఉద్యోగ విరమణ చేసినా నిరీక్షణ తప్పడం లేదు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బం దికి రావాల్సిన ఫలాలు సకా లంలో అందడం లేదు. ఉన్న తాధికారుల నిర్లక్ష్యం, అసమ ర్థత వల్ల ఉద్యోగ విరమణ చే సినా నిరీక్షణ తప్పడం లేదు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బె నిఫిట్స్ చెల్లింపులో ఉన్నతా ధి కారులు తీవ్ర జాప్యం చేయడం వల్ల ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గు రి అవుతున్నారు. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలో గత సం వ త్సర కాలంగా దాదాపు 70 నుంచి 80 మంది వరకు ఉద్యో గ విరమణ చేశారు. తపాలా శాఖలో గ్రామీణ ప్రాంతాలలో డాక్ సేవక్, బ్రాంచ్ పోస్ట్ మాస్ట ర్ లుగా సుదీర్ఘ కాలంగా పని చేసి ఉద్యోగ విరమణ చేసి కనీ సం ఇంటి వద్ద విశ్రాంతి తీసు కునే సమయం లో కూడా ఉన్న తాధికారుల వేదింపులు తప్ప డం లేదని ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో దాదాపు 800 మం ది కి పైగా ఉద్యోగులు తపాలా శాఖలో డాక్ సేవక్, బ్రాంచ్ పో స్ట మాస్టర్ లుగా పని చేస్తున్నా రు. వీరికి రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా ఉద్యోగ విరమణ అ నంతరం లభించే ఫలాలు అం తగా ఉండవు, డాక్ సేవక్, బ్రాంచి పోస్ట్ మాస్టర్ లు ఫిక్స్ డ్ వేతనం రూ 15 వేలు నుంచి 20 వేల వరకు వేతనం తో పని చేస్తున్నారు. వీరు తపాలా శాఖలో ఇతర ఉద్యోగుల కంటే



# విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూరు, నవంబర్ 19, ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు గుణా త్మక విద్యను అందించాలని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం ఆదిలా బాద్ జిల్లా నార్నూర్ మండ లంలోని గిరిజన ఆశ్రమ పాఠ శాలను( బాలురు), నార్నూర్ జూనియర్ కళాశాల, తాడిహ త్నూర్ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, ఆశ్రమ పాఠశాలలను మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధి కారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేప డుతుం దని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. నార్నూర్ జూనియర్ కళాశాలలో లాంగ్ ఆబ్సెంట్ ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయులను ప్రశ్నించి 100% హాజరు ఉండాలని ఉపాధ్యాయులను సూచించారు. తాడిహత్నూర్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి సిలబస్ ఎంతవరకు జరిగిందని అడిగి తెలుసుకుని పూర్తి కాకుంటే త్వరగా పూర్తిచేయాలని తెలిపారు, అలాగే నార్నూర్ కాటన్ మిల్లును సందర్శించి పత్తి యొక్క తేమ శాతంపై ఆరా తీసి ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు,నార్నూర్ తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసి జరుగుతున్న స్కీములు అందరికీ అందే విధంగా చూ డాలని అధికారులకు ఆదేశిం చారు,ఈ కార్యక్రమంలో సం బంధిత అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో జల సంరక్షణ అవార్డు విజయోత్సవ ర్యాలీ

**"ఈ అవార్డు మనందరి కృషి ఫలితం" జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ , నవంబర్ 19, (ప్రజా జ్యోతి):** జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్ట ర్లు శ్యామల దేవి, సోమరాజే శ్వర్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. అధి కారులు, సిబ్బంది, ప్రజలు, వి ద్యార్థులు భారీగా చేరుకుని కలెక్టర్‌ను అభినందించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నుండి క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. గుస్సాడి నృత్యాలు, బతుకమ్మ, బోనాల నృత్యా లు, మహిళల సందడి, అధి కారులు, సిబ్బంది ఉత్సాహ పూర్వకంగా పాల్గొనడం వలన ర్యాలీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. కలెక్టర్ దంపతు ల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. దక్షిణ జోన్‌లో మొదటి స్థానం సాధించడం జిల్లాకు గర్వకార ణమని, కేంద్రం ప్రకటించిన రూ. 2 కోట్లు జల సంరక్షణలో మరిన్ని వినూత్న కార్యక్రమా లకు వినియోగిస్తామని తెలిపా రు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌ పది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అత్యం త కరమైందని చెప్పారు. ఈ పురస్కారం మనందరికీ ప్రేరణ. ఆదిలాబాద్‌ను దేశవ్యాప్తంగా జల సంరక్షణకు ఆదర్శ జిల్లా గా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ హామీ ఇచ్చారు. ర్యాలీ అనంతరం క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అధికారులు మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# తపాలా శాఖ లో నిరీక్షణ...

ఓ ఐదు సంవత్సరాలు అధి కం గానే పని చేయాల్సి ఉంటుం ది. వీరు మొత్తం 65 సంవత్స రాలు నిండిన తర్వాత నే ఉ ద్యోగ విరమణ చేయాల్సి ఉం టుంది.వీరికి ఉద్యోగ విరమణ చేసిన అనంతరం నెల రోజుల లోపు దాదాపు వారికి ప్రభు త్వం నుంచి రావాల్సిన బెనిఫి ట్స్ నెల రోజుల లోపు చెల్లిం చాలి అలా కాకుం డా ఏడాది కావస్తున్నా ఇప్పటికీ వారికి ఎ లాంటి బెనిఫిట్స్ అందలేవు. విశ్రాంతి తీసు కోవాల్సిన సమ యం లో కూడా ప్రభుత్వ కా ర్యాలయాల చుట్టూ తిరుగు తూనే ఉన్నారు. ఉద్యోగ విర మణ పొందిన ఉద్యోగులకు తపాల శాఖ రూ 1.50 లక్షలు (లక్షాయా భై వేలు) గ్రాడ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. వీటితో పాటు దాదాపు రూ 60 వేలు వరకు సివరెన్స్ అలవెన్సులు, దాదాపు రూ 20 నుంచి 30 వే ల వరకు వెల్ఫేర్ ఫండ్ ఇవ్వా ల్సి ఉంటుంది. అయితే గత ఏడాదికాలంగా ఉమ్మడి జిల్లా లో పదవీ విరమణ పొందిన ఉ ద్యోగులకు తపాల శాఖలో అ వి ఇంతవరకు లభించలేదు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం తీవ్ర జాప్యం వల్ల అవి సకాలంలో అందకుండా పోతున్నాయి. దీంతో పదవి విరమణ పొంది న తపాలా ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అత్యవసర సమయంలో చేతి లో చిల్లి గవ్వ లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఎ న్నిసార్లు వినతులు చేసినప్పటి కీ ఉన్నతాధికారులు కనికరించ డంలేదని, పదే పదే విన్నవించి నప్పటికీ ఏమాత్రం పట్టించు కో వడంలేదని విశ్రాంత ఉద్యోగు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. దాదాపు ఉమ్మడి జిల్లాలో 70 నుంచి 80 మంది ఉద్యోగు ల వరకు గత ఏడాదికాలంగా తపాలా శాఖలో ఉద్యోగ విర మణ పొందారు. వీరందరూ కూడా విరమణ పొందిన బెని ఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నా రు. ప్రతీ రోజు కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నా రు. అయినప్పటికీ ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని, రేపు మాపు అంటూ కాలయా పన చేస్తున్నారు తప్ప తమకు చెల్లింపులు చేయడానికి ముం దుకు రావడంలేదని ఉద్యోగ వి రమణ పొందిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రా వలసిన బెనిఫిట్స్ ను తక్షణమే చెల్లించాలని వారు విజ్ఞప్తి చే స్తున్నారు. ఇటీవల రాష్ట్రస్థా యిలోని హైదరాబాదులో ఉం డే పోస్టల్ జాయింట్ డైరెక్టర్ కు కూడా ఫిర్యాదు చేసిన లాభం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. జిల్లా స్థాయిలో ఉండే జిల్లా అధికారి ఎస్పీ తమ బెన్ ఫిట్స్ చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని, రేపు, మాపు అం టూ వేధింపులకు గురి చేస్తు న్నారని ఉద్యోగులు వాపోతు న్నారు. తక్షణమే తమకు రావ లసిన ఉద్యోగ విరమణ బెని ఫిట్స్ తక్షణమే చెల్లించాలని, లేనట్లయితే తాము అమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చ రించారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన సంగెం నవీన



**లక్షణ చాంద, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)::** మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం నవీన కుమారి అండర్ 17 బాలికల జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ జిఎఫ్ బాలికల 69 వ జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈమే జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక కావటం పట్ల తల్లి దండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు. కాగా ఈమే గతంలో అండర్ 16 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావటం ఇది రెండవసారి కావటం గ్రామానికే గర్వకారణం. కాగా బెస్ట్ అవలేబుల్ ప్రభుత్వ పథకంలో ఎంపికై ప్రస్తుతం నిర్మల్ లోని రవి హైస్కూల్ లో చదువుతుండటం గమనార్హం.

# పోలీసు వాహనంలో అనుమ తి లేకుండా వీడియో చిత్రీకర ణ



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లోని ఖానాపూర్ కు చెందిన షేక్ ఫయాజ్, ఓ మై నర్, లు ఇద్దరూ పోలీసు వా హనంలో రీల్ చిత్రీకరించి పోలీ సుల పరువు ప్రతిష్టలకు భం గం కలిగించే వ్యవహరించిన ఇ ద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింద ని, ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపా రు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరో డ్రం వద్ద ఓపెన్ డ్రింకింగ్ తనిఖీ లు నిర్వహిస్తున్న సమయంలో, పెట్రోలింగ్ వాహనం ముందుకు వెళ్లే పరిస్థితిలేని సమయంలో, అదే అదునుగా ఇద్దరు యువ కులు ఆగి ఉన్న పోలీసు వాహ నంలో అనుమతి లేకుండా కూ ర్చుని, దిగుతున్న సమయంలో అధికారి అనుమతి పొందకుం డా వీడియోలను చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం జరిగిందనితె లిపారు. చట్ట విరుద్ధంగా వ్య వహరించిన ఇద్దరిపై ఆదిలాబా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో 714 /2025 యు/సెక్షన్ 329(4),292 బిఎన్ ఎస్ ప్ర కారం కేసు నమోదు చేసి అరె స్టు చేయడం జరిగిందని తెలి పారు. పోలీసు పరువు ప్రతిష్ట లను భంగం కలిగించేలా వ్యవ హరించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించా రు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారిపై శాఖ పర మైన చర్యలు తీసుకుంటున్న ట్లు తెలిపారు.

## మహి ళలకు చీరెలు పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 19, ( ప్రజా జ్యోతి):** జిల్లాలో మహిళల ఉన్నతి%–% తె లంగాణ ప్రగతి కార్యక్రమం కిం ద చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించే దుకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు. బుధ వారం హైదరాబాద్ నుండి రా ష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి, ఉన్నతాధికారులతో ని ర్వహించిన వీడియో కాన్ఫరె న్స్ లో అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 13,612 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,48,052 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 1,04,379 చీరలు జిల్లాకు చేరినట్లు తెలిపారు. పంపిణీ షెడ్యూల్‌ను ఖరారు చేసి, లబ్ధిదారుల ఆధార్, ఫోటో, అవసరమైన వివరాల నమోదును తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. చీరల పంపిణీని సమన్వయంతో, పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏపిఎం, సిపిఎం, మండల సమైక్య అ ధ్యక్షురాలు, అధికారులు, సి బ్బంది

# ఏఐటియుసి కృషి ఫలితంగానే భూగర్భ గనుల జీవితకాలం పెంపు



**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తర్వాత మూసివేస్తామన్న గనుల జీవిత కాలాలను పెంచడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారితో చర్చలు జరిపి గనుల యొక్క జీవిత కాలాలను పెంచడానికి కృషి చేస్తున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు . సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం రోజున శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి-1 గనిలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ సమావేశానికి వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సంవత్సరం మార్చినాటికి ఎస్ఆర్పి-1 గనిని మూసివేయాలని యాజమాన్యం ప్రకటించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ గనిలో 1వ సీమ్ ఓపెన్ చేయడం వల్ల గని జీవితకాలం పెరుగుతుందని యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని దీనివల్ల గని జీవితకాలం మరో 5 సంవత్సరాలు పెరగబోతుందని, దీనికి ఏరియా జనరల్ మేనేజర్ మరియు ఏజెంట్, గని మేనేజర్ ల కృషి కూడా ఉందన్నారు. దీనివలన కార్మికులు ఇక్కడే ఉండి ఉద్యోగం చేసుకోవచ్చని, ఇదే ఏరియాలోని ఆర్కేన్యూటెక్ గనిని కూడా యాజమాన్యం మూసివేసే ఆలోచనలో ఉంటే యాజమాన్యాన్ని ఒప్పించి ఈ గని జీవిత కాలాన్ని కూడా పెంచడం జరిగిందన్నారు. గత గుర్తింపు కార్మిక సంఘం పైరవీలకే పరిమితమై 10 సంవత్సరాల లో కనీసం స్ట్రక్చర్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేకపోయాయన్నారు. దీనివల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఏఐటీయూసీ గెలిచిన వెంటనే చైర్మన్ స్థాయి, డైరెక్టర్ పా స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల పిల్లల వయస్సు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు ఒప్పించడం జరిగిందని, ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇయాదానికి , హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రి నిర్మాణానికి యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందన్నారు. ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను ఇప్పించడం జరిగిందని , చైర్మన్ స్థాయి సమావేశంలో కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, యాజమాన్యం సొంత ఇంటి పథకం అమలు కొరకై కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కమిటీలో గుర్తింపు కార్మిక సంఘం నుంచి ఒకరు కమిటీలో ఉండేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. పెర్క్స్ పై పడే ఇన్కమ్ టాక్స్ ని యాజమాన్యమే చెల్లించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని , యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కొరకు లేఖ రాయడం జరిగిందన్నారు . గత ఏడు నెలలుగా ఆగి ఉన్న మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని గుర్తింపు సంఘం డిమాండ్ మేరకు ఈనెల మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన వారందరికీ ఈ %-% 1 గ్రేడ్ ఇయ్యడానికి యాజమాన్యం అంగీకరించిందని, అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో కార్మికులకు కబోర్డులు, లాకర్స్ ల ఏర్పాటు చేయడానికి త్వరలో సర్కులర్లు జారీ చేస్తారన్నారు. 150 మాస్టర్ల విషయం పైన కార్మికులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా పాత విధానమే కొనసాగించుటకు యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు, గోదావరిఖని ఆసుపత్రిలో గుండె జబ్బుల చికిత్స కొరకై కృతలబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జనవరి నాటికల్లా కార్మికులకు వైద్యం అందిస్తారన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**కాగజునగర్ టౌన్,నవంబర్ 19 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యాసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం దాంటంగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లను సందర్శించి విద్యా బోధన తీరు, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వసతి గృహ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనుల పురోగతి నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, ఇంజనీరింగ్ అధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలని

**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రామక పాండురంగ శర్మ విద్యార్థులకు సూచించారు .మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన జరిగింది. ఈ నెల 14 నుంచి 20 వ తేదీ వరకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు . ఈ ప్రదర్శనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రామక పాండురంగ శర్మ ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.జి.అనూష, లైబ్రేరియన్ డాక్టర్. పద్మారాణి,అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను వీక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్. రామక పాండురంగ శర్మ ఈ ప్రదర్శనను ఉద్దేశించి విద్యార్థులకు సందేశాన్నిస్తూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల ప్రాధాన్యత గురించి తెలిపారు . ప్రతి సబ్జెక్టు పైన సమగ్రమైన జ్ఞానాన్ని కలిగి ఉండాలని అన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ టీఆర్పీ నూతన కమిటీల సారథుల కృతజ్ఞతా భేటీ



**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) వ్యవస్థాపకులు, అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను , తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓదెలు , తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజు ను , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నూతన సారథులు బుధవారం, నవంబర్ హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు గాను, నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పార్టీ బలోపేతానికి ఉద్బోధన:**

ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , కొమ్ముల ప్రవీణ్ రాజు లు నూతనంగా ఎన్నికైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలనుద్దేశించి మాట్లాడుతూ, “తెలంగాణ రాజ్యాధికార పార్టీ కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో కష్టపడాలన్నారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేసి ముందుకు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ముఖ్య సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు చంద్రశేఖర్ , లింగం యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ భేటీతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు కొత్త దిశానిర్దేశం లభించింది.



## ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి . . ఎంపీడీవో శ్రీనివాస్


**తాండూర్ నవంబర్ 19 ప్రజాజ్యోతి:** ఝాన్సీ లక్ష్మీబాయి నివిద్యార్థులుఆదర్శంగా తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి పీ శ్రీనివాస్,మండల విద్యాధికారి ఎస్ మల్లేశం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో వారు మాట్లాడారు.విద్యార్థులు ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ తంగళ్ళపల్లి పాఠశాలలో హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.డిజిటల్ యుగంలో మహిళ రక్షణ 'అనే ఉపన్యాసం అంశంలో ప్రథమ బహుమతి పొందిన సీహెచ్ అంజనశ్రీ. ద్వితీయ బహుమతి ఫర్హాన, తృతీయ బహుమతి బి సంజన పొందారు. 'ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర ' అనే వ్యాసరచన అంశంలో ప్రథమ బహుమతి తేజస్విని, ద్వితీయ బహుమతి సిహెచ్ గురుప్రియ, తృతీయ బహుమతి బి శ్రీజ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుప్న, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్వో కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్క రాంచందర్, ఉపాధ్యాయులు జి ప్రకాష్, జి మీనా, పి స్వప్న, అశోక్, సాంబమూర్తి, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత పెన్షనర్లకు కనీస పెన్షన్ 10 వేల వరకు చెల్లించే విధంగా కృషి చేయాలి

**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి విశ్రాంత పెన్షనర్లకు కనీస పెన్షన్ 10 వేల వరకు చెల్లించే విధంగా కృషి చేయాలని బుధవారం బిఎంఎస్ నాయకులకు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మృత్యు గృహ లాంటి బొగ్గు గనులలో తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి 30 నుంచి 35 సంవత్సరాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి తల్లికి సిరులు కురిపించి పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ నెలకు పదివేల రూపాయలు చెల్లించే విధంగా బిఎంఎస్ కేంద్ర నాయకులు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘంగా కోరుతున్నామని అన్నారు . సింగరేణి వ్యాప్తంగా 350 నుంచి 1000 లోపు పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు వేలాది మంది ఉన్నారని భార్యా,భర్తలు కూడా బతకలేని పరిస్థితులలో జీవనాన్ని సాగిస్తున్నారని తెలిపారు 1000 రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని అధికార పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కానీ అధికారులు కానీ ఎక్కడ ప్రకటించలేదనేది మీకు తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి, ఏ గంగయ్య, గోపతి లక్ష్మణ్, జి శ్రీనివాస్, ఏ రాజేశం, భూమయ్య, పోసన్న, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం కావాలి!భూ బాధితుడి ఆవేదన



**వాంకిడి నవంబర్ 19 (ప్రజాజ్యోతి ):** ఈ బాధితుడు ఐదేండ్ల క్రితం నుంచి న్యాయ పోరాటం కోసం తాను తిరగని కార్యాలయం లేదని భూ బాధితుడు చెబుతున్నా మాటలు ఒకంతకు కన్నీళ్లే వస్తాయి. సమాజంలో క్షీణించిపోతున్న మానవ సంబంధాలతో పాటుగా న్యాయం కూడా అతిపెద్ద సమస్య పీడగా మారుతుంది. ఉన్న భూమి అక్రమించారని కొందరు కలత చెంది మనోవేదనకు గురవుతున్నారు. బాధలతో బాధితులు కృంగిపోతుతున్నారు.దొంగ కాగితం సృష్టించి 52-60పిట్ల స్థలాన్ని ఆక్రమించారణి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భూ బాధితుడు దుర్గం తిరుపతి ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనకు జరిగిన అన్యాయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు ఐదు ఏండ్లుగా కార్యాలయాల చుట్టుపక్కల తిరుగుతున్న న్యాయం దరికి చేరడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. ఎక్కడికి పోయిన ఏముంది అన్న విధంగా కాలయాపన అన్యాయం జరుగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోవర్ధన్ అనే వ్యక్తి కొనుగోలు చేసి యాదవ్, మమతలకు అమ్ముకుని అన్యాయం చేశారన్నారు. వీళ్ళపై కోర్టు కేసు పెండింగ్లో ఉందని తెలిపారు.కోర్టు కేసు వేసిన తేదీ 29,09 2021కేసు కోర్టు పెండింగ్ లో ఉందన్నారు.యాదవ్ అనే వ్యక్తి కోర్టు ఉండగానే చంద్రశేఖకు తేదీ 14,03 2024 లో విక్రయించరన్నారు. యాదవ్ మీద కోర్టు కేసు ఉందన్నారు.చంద్రశేఖర్ అనే వ్యక్తి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇల్లు నిర్మాణం చేసిన ఎవరు పట్టించుకోవడం లేదని,న్యాయం చేయడం లేదని ఆరోపించారు. డిపిఓ రిపోర్టు పంపిన అంటాడు న్యాయం మాత్రం అందని ద్రాక్ష గానే మిగులు తుందని అన్నారు.తన స్థలం ఆక్రమణకు గురై ఏకాంక మూడు అంతస్తుల బిల్డింగ్ అయిపోయిందని పేర్కొన్నారు. మళ్ళీ ఇప్పటిదాకా రిపోర్ట్ అయితే డిపిఓ పంపా లేదన్నారు. ఇట్టి విషయం పైన జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ డిపిఓకి పంపుతా అన్నారన్నారు.డిపిఓ మండలానికి పంపుతా అన్నడని తెలిపారు.ఇంతలోనే మూడు అంతస్తుల బిల్డింగ్ అయ్యే ఉందన్నారు.కాలయాపనతో కోర్టు కేసు ఉన్న భూమిని కొనుగోలు చేసి నిర్మించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా గ్రామపంచాయతీ కార్యాలయం ముందుగానే అక్రమనకు గురైన స్థలంలో మూడు అంతస్తుల బిల్డింగ్ ఎలా నిర్మిస్తారని వాపోయారు. గోవర్ధన్ అనే వ్యక్తి 2020లో తిరిగి మా మీద తప్పుడుకేసు పెట్టినందుకు తగిన న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.కోర్టుతీర్పు వీళ్ళు నిర్దోషి ఇది తప్పుడు కేసు అని తేదీ 17,092025 లో తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణం ఇట్టి నిర్మాణానికి తప్పుడు విద్యుత్ మీటర్ పెట్టినందుకు నేను అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆఫీసర్లకు ఫిర్యాదులు ఇచ్చినా కూడా పట్టించుకోరు అని ఆరోపించారు.రిపోర్ట్ పంపిన వాళ్లకి తిరిగి రిపోర్ట్ పంపిన అంటారు. తప్పితే ఫలితం ఉండదన్నారు. బిల్డింగ్ నిర్మానం ఆపితే ఇంత ఏకంగా మూడు అంతస్తుల బిల్డింగ్ ఎట్లా అక్రమంగా అవుతుందని సంకోపించారు. 117 సర్వేనెంబర్ వాంకిడి శివారులోని నాన్నగారి పేరు మీద పట్టా బందోబస్తు పట్టా ల్యాండ్ అన్నారు.ఈ ల్యాండ్ మీద ఆపండి అని సీబీఎస్ఈ నేను పోతే నాపై అక్రమ కేసులు బనాయించారని వాపోయారు. కార్యదర్శి మీ భూమిని నువ్వే ఆపాలి అంటారన్నారు. .పిఎఫ్ లు ఇచ్చిన ఇది సివిల్ మ్యాటర్ అంటారన్నారు. ఒకవేళ అక్రమించు కున్న వారు ఇస్తే ఫిర్యాదు తీసుకుంటారని ఆరోపించారు. కార్యదర్శిని అడుగుతే తాను సెలవుల్లో ఉన్నప్పుడు ఆయన బిల్డింగ్ కడుతూ ఉంటాడు నేనేం చేయాలి అంటారు ఎత్తేస్తారు అన్నారు.కేసు నెంబర్ 40,2021 సివిల్ నడుస్తుందని, పెండింగ్లో ఉందన్నారు. 52-60 పిట్ల స్థలం కోర్ట్ లో కేసు నడుస్తుందన్నారు. గోవర్ధన్ అనే వ్యక్తి దొంగ కాగితం సృష్టించి మా అమ్మా నాన్న సంతకాలని ఫోర్జరీ చేసుకున్నాడని ఆరోపించారు. దీంతో స్థలాన్ని ఆక్రమించారని ఆరోపించారు. దీనిపైనే అమ్మ సివిల్ కేసు వేసిందన్నారు. గోవర్ధన్ వ్యక్తి యాదవ్,మమతా లకు హక్కు లేకుండా దొంగ రిజిస్ట్రేషన్ చేసి విక్రయాలు ముసుగులో ఆటగా జరిపారన్నారు. ప్రస్తుతం ఇప్పుడు కోర్టులో కేసు రన్నింగ్ కేసు నడుస్తుందన్నారు.ఇట్టి భూమిని యాదవ్ అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసి మరో వ్యక్తులకు 14,032024 ఇవ్వడం జరిగిందన్నారు.373- 24లో డాక్యుమెంట్ నెంబర్ రిజిస్ట్రేషన్ ఆక్రమించి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా మూడు అంతస్తుల బిల్డింగ్ నిర్మించరని ఆరోపించారు.స్థలం ఆక్రమణకు గురైందని తెలిసిన నాటినుంచి నేటి వరకు న్యాయం కోసం తిరుగుతూనే ఉన్నానని పేర్కొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, నవంబర్ 19( ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ యూత్ కాంగ్రెస్ నేతలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలిగిరి కనకరాజు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టి ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారని అన్నారు. రాజకీయంగానూ, వ్యక్తిగతంగానూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకత్వాన్ని చాటుకున్నారని అన్నారు. బ్యాంకుల జాతీయం, జమీందారీ రద్దు, గరీబీ హఠావో 1 ఆఫ్ 70 గిరిజన చట్టం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమె దేశ అభివృద్ధికి చేసిన కీలక సేవలని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆమె అమలు చేసిన పథకాలు భారత సామాజిక, ఆర్థిక రంగాలపై చిరస్థాయిగా ప్రభావం చూపాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మోకినపల్లి రామకృష్ణ, బోనగిరి రవీందర్, ఎర్రబెల్లి రాజేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, మారేపెల్లి రాజయ్య, నల్లూరి రాజు, కొక్కుల సతీష్, రాజకుమార్, కనుకుంట్ల కనకయ్య, రాచర్ల సురేష్, కన్నూరి రాజేందర్, ఖైర మల్లేశం, ప్రేమ్, రాములు, మహిళా నాయకురాలు శారదా తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పోరాటంచేయాలి

## మహిళా సాధికారతకు మార్గదర్శకురాలైన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయము

**కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మహిళా సాధికారతకు మార్గదర్శకురాలైన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని కార్మిక%-%మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొనియాడారు . మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను మంచిర్యాల జిల్లా కిష్టంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి తో పాటు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కూడా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్రను పెంపొందించడానికి ఇందిరాగాంధీ రూపొందించిన సంక్షేమ, ఆర్థిక కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసినందుకు చెన్నూరు కాంగ్రెస్ నాయకులు మంత్రి వివేక్ ను గజమాలతో సత్కారం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవాలను జరిపారు . కిష్టంపేటలోనే కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ అనే విస్తృత కార్యక్రమంలో మంత్రి వివేక్ పాల్గొన్నారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు చీరలను అందజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చే పథకాలను అమలు చేస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని సదుపాయాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో అధికారులు , గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

## కాగజ్‌నగర్‌లో పాత పిహెచ్‌సీ కూల్చివేత



**100 పడకల కొత్త ఆసుపత్రి నిర్మాణానికి సిద్ధం**

**కాగజ్ నగర్ టౌన్,నవంబర్ 19 (ప్రజా జ్యోతి )::** కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో ఉన్న పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పిహెచ్‌సీ) భవనాన్ని అధికారులు కూల్చివేశారు. దాని స్థానంలో కొత్తగా మంజూరైన 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి దగ్గరలోనే శంకుస్థాపన జరగనున్నట్టు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు కలిసి నూతన భవనానికి పూజ నిర్వహించే అవకాశం ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి ఈ నేపథ్యంలో, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించబోయే నూతన నర్సింగ్ కళాశాలకు కూడా త్వరలోనే భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

## కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో కాంగ్రెస్ విఫలం : బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 19 ప్రజా జ్యోతి:** బీసీ రిజర్వేషన్ల అమలుపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపక బీసీలకు అన్యాయం చేస్తోందని, అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడకుండా వెనకడుగు వేయడం సిగ్గుచేటు చర్య అని రమేష్ మండిపడ్డారు. నేడు ఉదయం 10 గంటలకు ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ శాంతియుత ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబరు 1 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదించేందుకు కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను నిర్లక్ష్యం చేసే పార్టీలకు ప్రజలు ఓట్ల ద్వారా గుణపాఠం చెప్తారన్నారు. విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం అధ్యక్షుడు వైరాగడే మారుతి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం బిక్ష మాకొద్దు

**✦ జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్**

**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం బిక్ష మాకొద్దని ,సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ అన్నారు .కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించ బోదని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. క్యాబినెట్ సమావేశం లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి పో%శీ%గులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడాలన్నారు . ఢిల్లీలో కేంద్రమంత్రి బిజెపి నేత కిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన మూడు గంటల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడం బట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లను ఆటకెక్కించి బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై అడ్డుకుంటున్నారని అర్థమవుతోందని ఆయన ఆరోపించారు. పార్టీ గుర్తులు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలలో 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, పార్టీ పరంగా ఒకవేళ ఇవ్వాలనుకుంటే తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా 60 శాతం అయినా ఇస్తామని ప్రకటించాలి కదా అని ప్రశ్నించారు .



## పీహెచ్‌సీని పరిశీలించిన ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్



**జైపూర్: నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను మంగళవారం ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, అసంక్రమణ వ్యాధుల పరీక్షలు%-%చికిత్సలు, అవగాహన కార్యక్రమాలు, మందుల నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. చిన్నపాటి లోపాలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పై అధికారులతో మాట్లాడి ఆసుపత్రికి అవసరమైన వసతులను కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ చలికాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి కీటకజనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో దోమల నిర్మూలన కార్యక్రమాలను మరింత బలపడాలి అన్నారు. 100% టీకాలు, గర్భిణీ స్త్రీల సంపూర్ణ నమోదు, గ్రామాల్లో వైద్య సేవల చేరువపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆదేశించారు. భీమారం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్యుల అందుబాటు, ఓపి సేవలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి సేవలను ప్రజల అంచనాలకు అనుగుణంగా మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, నర్సింగ్ అధికారి ప్రశాంతి, డిపిఓ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# తీవ్రమైనా చలి దృష్ట్యా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్స్ ఏర్పాటు చెయాలి!

**జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి (డి టి డి ఓ) రమాదేవికి వినతి పత్రం సమర్పణ**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి**



**సిర్పూర్ (టి) నవంబర్ 20 ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యా ర్థి సంఘం పిడిఎస్యు ప్రధాన కార్య దర్శి జగజంపుల ఆధ్వర్యంలో తిరుపతి ఆధ్వర్యంలోఆశ్రమ పాఠశాల విద్యార్థులకు తీవ్రమైన చలి దృష్ట్యా సోలార్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి (డి.టి.డి.ఓ) రమాదేవి కు వినతి పత్రాన్ని సమర్పించిన అనంతరం ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత ఎక్కువగా ఉంది. మరీ ముఖ్యంగా కొమురం భీం జిల్లా వ్యాప్తంగా గత నాలుగైదు రోజుల నుంచి చలి తీవ్రత విపరీతంగా పెరిగి ఉష్ణోగ్రత కూడా సింగిల్ డిజిట్ లో పడిపోతున్నటువంటి పరిస్థితి జిల్లా వ్యాప్తంగా ఉంది. పగలంతా కూడా గాలులతో చలి పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది. జిల్లావ్యాప్తంగా చదువుకుంటున్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అందరు కూడా మూడవ తరగతి నుంచి చిన్నపిల్లలు కూడా ఉంటున్నటువంటి పరిస్థితిలో వారు స్నానాలు చేయడానికి ఐదు గంటల నుంచి లేచి తీవ్రమైనటువంటి చలిలో కూడా స్నానాలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఆ చలి నీటితో స్నానం చేయడం ద్వారా విద్యార్థులందరికీ కూడా దగ్గులు జలుబులు విష జ్వరాలు వస్తు వారందరూ కూడా అనారోగ్యాల బారిన పడుతున్నటువంటి పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడంలో జిల్లా అధికారులు, ఐటిడిఏ పిఓ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కావున తీవ్రమైనటువంటి చలి దృష్ట్యా అన్ని ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో కిటికీలకు డోర్స్, దోమతెరలు మరియు చలిదృష్ట విద్యార్థులందరికీ కూడా స్నానానికి వేడి నీటికి సంబంధించి సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) గా జిల్లా అధికారుల్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యం లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు శివప్రసాద్, సయ్యద్ అమర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరాకు పటిష్ట చర్యలు

**వినియోగదారుల విజయమే సింగరేణి విజయం**

**బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు సభలో సీఎండీ ఎన్.బలరామ్**



**మంచిర్యాల, 19, నవంబరు ( ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని, బొగ్గు రక్షణతోపాటు నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణి తో పాటు ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో తాము నిర్వహించిన సమావేశాల్లో వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ముఖ్యంగా నాణ్యత పెంపుదలతోపాటు బొగ్గు ధరలు, పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగరేణి విజయం వినియోగదారుల విజయం అన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణివ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బి వెంకన్న లు కూడా మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బొగ్గు వినియోగదారుల సంస్థలు ఎన్టీపీసీ, తెలంగాణ జెన్కో, ఏపీ జెన్కో, కర్ణాటక పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, నాణ్యత పెంపుదలకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం-2, మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ క్వాలిటీ కార్పొరేట్ కె వెంకటరమణ, జీఎం(కో ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, ఏరియాల జీఎంలు, రీజినల్ క్వాలిటీ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ జూదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం:ఎస్పీ

**ఆన్‌లైన్ మాట్కా ఆట ఆడుతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు**

**ఆసిఫాబాద్, నవంబర్19 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆసిఫాబాద్ మండలం ఓ గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా ఆన్‌లైన్ మాట్కా ఆట ఆడుతున్న సుమంత్ అనే అనుతనని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్, ఒక కేనన్ ప్రింటర్ స్వాధీనం చేసుకుని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ% ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న అక్రమ జూదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని, ఇలాంటి చర్యలు యువతను తప్పు దారి పట్టిస్తాయని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణప్రతాప్, సిబ్బంది రాజు కంధూరి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది మహ్మూద్, విజయ్, దేవేందర్, సంజీవ్, రమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జోడేఘాట్ రహదారి పక్కన ప్రమాదకర గుంత

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 19 ప్రజా జ్యోతి:** కేరమెరి మండలం కోపగూడ సమీపం జోడేఘాట్ రహదారి పక్కనే ఉన్న లోతైన ప్రమాదకర గుంత ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదంగా మారిందని సిఐటియు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గుంత రహదారి నుండి కేవలం ఒక మీటర్ దూరంలో ఉండి, సుమారు 50%-%60 అడుగుల లోతు కలిగి ఉందని తెలిపారు. రోజూ వందలాది వాహనాలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్న నేపథ్యంలో వాహనం అదుపు తప్పితే ప్రాణాంతకం తప్పదని చెప్పారు. ఇప్పటికే వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టుకొని ప్రయాణిస్తున్న పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదకర గుంతను తక్షణమే గుర్తించి అక్కడ ప్రమాద సూచికలు, పహరీ గోడ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు కోరింది





## మండల పరిషత్ కార్యాలయంలో డిపిఒ ఆకస్మిక తనిఖీ

**జైపూర్:నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాల అమలు పట్ల నిర్లక్ష్యం చేయరాదనీ జిల్లా పంచాయితీ అధికారి (డిపిఒ) డి వెంకటేశ్వరరావు అన్నారు,బుధవారం ఆయన ఆకస్మికంగా ఎంపీపీ కార్యాలయాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న పంచాయితీ కార్యదర్శులతో సమావేశమై గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఎంపీడబ్ల్యూ వర్కర్లను వార్డు వారీగా విభజించి డ్రై వేస్ట్ను క్రమం తప్పకుండా సేకరించాలని డిపిఒ ఆదేశించారు. గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య చర్యలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్లో వర్మీ కంపోస్ట్ తయారీని వేగవంతం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.ఇంటిపన్ను వసూళ్లు కేవలం 29 శాతం మాత్రమే ఉండటం పై డిపిఒ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 25వ తేదీ లోపు 100 శాతం వసూళ్లు చేయాలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ తనిఖీలో మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు, జైపూర్, టేకుమట్ల పంచాయతీ కార్యదర్శులు బి. ఉదయ్కుమార్, ఆర్. శ్రావణి, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కాసిపేట నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి నీ పురస్కరించుకుని బుధవారం కాసిపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవల ను కొనియాడారు ఆమె ఈ దేశానికి చేసిన సేవలు ఆమె పేరు మీద వివిధ పథకాలు ప్రవేశ పెట్టడం అవి విజయవంతం అయ్యి ప్రభుత్వ పాలన లో కొనసాగుతున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో మైదం రమేష్ గోలేటి స్వామి జాడి శివ అక్కిపల్లి రాజేష్ షారూఖ్ కుర్మా నర్సయ్య దేవేందర్ మధ్యవేని వేణు అడ్డిషేర్ల రాజేశం అయిలి శంకర్ నర్సయ్య మల్లేష్ సృజన్ తదితరులు పాల్గొన్నారు

## కేరళ లక్కీ డ్రా పేరుతో మోసం..

**మందమర్రి, నవంబర్ 19(ప్రజాజ్యోతి):** మందమర్రి కేరళ లక్కీ డ్రా పేరుతో సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కి 56000 రూపాయలు పోగొట్టుకున్న ఘటన పై పట్టణ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేశారు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఊరు రామక్రిష్ణ పూర్ గ్రామానికి చెందిన బాధితుడు యుట్యూబ్ వీడియోలు చూస్తూ కేరళ లక్కీ డ్రా 20 రూపాయల టికెట్ కొనుగోలు ఫోన్ పే ద్వారా చేసినట్లు తెలిపారు. లక్కీ డ్రాలో 50000 వేల రూపాయలు పొందినట్లు మరో మెసేజ్ రావడం జరిగింది అని అన్నారు. డ్రా డబ్బులు పొందేందుకు వివిధ ఫీజుల పేరుతో బాధితుడు మొదట 5000 చెల్లించినట్లు అనంతరం 10000, 20000, 9500, 9000, 8000 విడతల వారిగా చెల్లించినట్లు తెలిపారు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు బుధవారం ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆన్ లైన్లో బ్లాస్టర్ ఆఫర్స్ తో వచ్చే వీడియోలు సందేశాలను నమ్మి ప్రజలు మోసపోతున్నారు అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## పునరుద్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తో సింగరేణి ఒప్పందం

- సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణం
- విద్యుత్ అమ్మకంలో సహకారానికి అంగీకారం
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ సమక్షంలో ఒప్పందం



**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సంస్థ పునరుద్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ అనుబంధ కంపెనీ ఎన్ జీ ఈ ఎల్ (ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) తో ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తో పాటు సంస్థ డైరెక్టర్లు, ఎన్ జీ ఈ ఎల్ తరఫున ఉన్నతాధికారులు ఆర్. మౌర్య, బిమల్ గోపాల చారి లు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ వివరిస్తూ, సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని, ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అలాగే సోలార్ విద్యుత్తును 5 వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని, మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందన్నారు . గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీ తోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్ జి ఈ ఎల్ కంపెనీ తోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామని, భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలోనూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్ జి ఈ ఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, హెడ్ (సివిల్ ఇంజినీరింగ్) ఆర్.ఆర్.మౌర్యలు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ పరిణామని, తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని, ఇరువురి పరస్పర సహకారం , భాగస్వామ్యంతో దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఒప్పందం అనంతరం ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తామని ఇరు పక్షాలకు లాభదాయకమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి నిర్మాణం చేయడం జరుగుతుందని, 13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణితో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం. తిరుమలరావు, ఈడీ (ఎన్టీపీసీ) చిరంజీవులు, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం విశ్వనాథ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి ప్లాంట్ చిన్న గేటు వద్ద ప్రమాదకర మూలమలుపు

**చెట్ల పొదలతో కనిపించని రహదారి**

**ప్రమాదాలపై స్థానికుల్లో భయం**

**జైపూర్,నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని పెగడపల్లి పవర్ ప్లాంట్ చిన్న గేటు సమీపంలోని మూలమలుపు ఉండడంతో స్థానికులకు భయందోళన కలుగుతుంది,రహదారి పక్కన చెట్ల పొదలు దట్టంగా పెరిగిపోవడంతో రెండు వైపులా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొని పలువురికి పెద్ద ప్రమాదాలు చోటుచేసుకున్నాయి,ప్లాంట్కు వచ్చేవాళ్ళు, గ్రామాల మధ్య ప్రయాణించే వాహనదారులు ఈ రహదారి ద్వారా తరచూ ప్రయాణిస్తున్నారు. అయితే మూలమలుపు వద్ద దృశ్యం స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనాలు ఒకదానికొకటి ఢీ కొట్టే పరిస్థితులు ఎన్నోసారి ఉత్పన్నమయ్యాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో వెలుతురు తగ్గిపోయే సమయాల్లో ప్రమాదభయం మరింతగా పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మలుపు వద్ద చెట్ల పొదలు పూర్తిగా రోడ్డు మీదకి వచ్చిపడుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనం చివరి క్షణంలోనే కనిపిస్తోంది. అలాగే కొనసాగితే ఏ సమయంలోనైనా పెద్ద ప్రమాదం జరిగిపోయే అవకాశం ఉంది అని ప్రజలు అంటున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి ,మెడికల్ బోర్డు ను కొనసాగించాలి

**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి ,మెడికల్ బోర్డు ను కొనసాగించాలని, కొత్త భూగర్భ గనులను ప్రారంభించాలని ఎచ్ఎంఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముందు ఎచ్ఎంఎస్ ,జాగృతి ల శకు చెందిన నాయకులు, కార్యకర్తలు భైటాయించి నిరసన వ్యక్తం చేశార . దాంతో అక్కడ భారీ ఎత్తున కేంద్ర బలగాలు రాష్ట్ర పోలీసులను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సింగరేణిలో కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదని, వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు .ఈ సందర్భంగా ఎచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ కూడా మాట్లాడారు. అనంతరం సింగరేణి యాజమాన్యానికి లేఖ సమర్పించారు. ప్రతి ఏడాది5 నూతన బొగ్గు గనులను తెరిఛి , పరుగు పందెం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు కల్పించాలని ,ఓపెన్ కాస్ట్ గనులను ప్రైవేట్ వారితో కాకుండా కంపెనీ కార్మికులతో పనులు నడిపించాలని, కోలిండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు అలవెన్స్ ఇన్కంటాక్స్ చెల్లించాలని, పాత విఆర్ఎస్ స్కీం ను పునరుద్ధరించాలని, మారుపేర్లను సవరించి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మెడికల్



బోర్డులో కంప్లీట్ అయ్యి రెండు సంవత్సరాల సర్వీసింగ్ లేదన్న సాకుతో ఆపిన ఉద్యోగాలను డిపెండెంట్ లకు ఇవ్వాలని, సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలన, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, నాగాల పేరుతో ప్రతి నెల నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలని, అర్హత గల వారికి అన్ని రకాల ప్రమోషన్లు ఇవ్వాలని, కార్మికులపై మోపుతున్న పనిభారం తగ్గించాలని, సింగరేని మహిళా కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా ప్రత్యేక స్కీమ్ ను పెట్టి సూటబుల్ జాబు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కలువకంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షులు తిప్పారపు సారయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు జి కృష్ణ ప్రసాద్ దుర్గం శ్రీనివాస్, కే వెంకటేశ్వర్లు, ఎచ్ఎంఎస్ ,జాగృతి లకు చందిన శ్రేణులు పాల్గొన్నారు.

## గాయపడిన రవిని పరామర్శించిన బీజేపీ నేత దుర్గం అశోక్

**జైపూర్ :నవంబర్ 19 ( ప్రజాజ్యోతి):** జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల రవి కి అనుకోకుండా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే గుర్తించిన స్థానికులు ఆయనను తక్షణమే జిల్లాలోని హాస్పిటల్ కి తరలించగా వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.ఈ విషయాన్ని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రామగిరి రాము గారి ద్వారా తెలుసుకున్న చెన్నూరు నియోజకవర్గం బీజేపీ దుర్గం అశోక్ వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి గాయపడిన రవిని పరామర్శించారు. చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి రవికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రవికి, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తమ బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అదే సందర్భంలో, రవి తండ్రికి 10,000, ఆర్థిక సహాయం అందించి మరింత సహకారం అందిస్తామని తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి..

**మందమర్రి, నవంబర్ 19(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీ వన్ కార్యాలయంలో బుధవారం పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్ ల నేతృత్వంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత్ మొట్ట మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ చేసిన సేవలు కొనియాడారు. పేదరికం నిర్మూలన కోసం గరీబ్ హటావో, రోటీ కాపాడ మకాన్ వంటి నినాదంతో అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చేశారని



అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి లక్ష్మణ్, ఎండి జమీల్, పైడిమల్ల నర్సింగ్, కనకం రాజు, సుకూర్, నర్సోజీ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## యువత క్రీడల్లో రాణించాలి : ఏఎస్పీ చిత్తరంజన్

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 19 ప్రజా జ్యోతి:** ఉన్నత విద్యతో పాటు యువత క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచి రాణించాలని జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ అన్నారు. బుధవారం కేరమెరి పోలీస్ స్టేషన్‌లో పరందోలి వాలీబాల్ జట్టుకు వాలీబాల్ కిట్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూవాలీబాల్ పోటీల్లో పరందోలి జట్టు ఉత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా క్రమశిక్షణ, జట్టు



భావనను పెంపొందిస్తాయని చెప్పారు. యువ క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ, కేరమెరి ఎస్సై మధుకర్, ఎన్హెచ్ఆర్సీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్‌లో చలి తీవ్రం గజగజ వణుకుతున్న ప్రజలు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 19 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోతోంది. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. రాత్రి%–%ప్రభాత వేళల్లో పొగమంచు కేసరించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాతావరణ శాఖ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మరో రెండు రోజులు తీవ్రమైన చలి కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 6 డిగ్రీల వరకు పడిపోయే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించింది. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలు..

**మందమర్రి, నవంబర్ 19(ప్రజాజ్యోతి):** మందమర్రి వీరవనిత ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలను రిటైర్డ్ ఆర్మీ జవాన్, సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ ఫీహ్వాల్, రాణి ఫీహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి 1828 వారణాసిలో మణికర్ణికా తంబేలో జన్మించారు అని అన్నారు. ఆమె భారత స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన నాయకురాలిగా చిన్నతనం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని 1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించారని అని అన్నారు. ఝాన్సీ రాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858లో వీరమరణం పొందారని అన్నారు. భారత దేశ చరిత్రలో ఒక వీర వనితగా పేరు పొందారని ఆమె ధైర్యం దృడ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ కలిగించినది అని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని అలవర్చుకోని స్వాతంత్ర సమర యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజేష్ రాజేష్ ఫీహ్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, దేవమ్మ, అనుపమ, రూపాలత, ఆశాజ్యోతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

